పిల్లల బొమ్మల

# జవహర్‌లాల్ నెహ్రూ



డాక్టర్ వెలగా వెంకటప్పయ్య పిహెచ్.డి

## పిల్లల బొమ్మల

# జవహర్‌లాల్ నెహ్రూ

### భారత తొలి ప్రధాని




రచన

డాక్టర్ **వెలగా వెంకటప్పయ్య** పి.హెచ్.డి.



ప్రచురణ

**రవీంద్ర పబ్లిషింగ్ హౌస్**

**28-22-17/4, జాని వీధి, అరండల్‌పేట, విజయవాడ 520 002**

పిల్లల బొమ్మల జవహర్‌లాల్ నెహ్రూ

రచన :

**డాక్టర్ వెలగా వెంకటప్పయ్య**

© **స్వాతి బుక్ హౌస్**

విజయవాడ – 520 002

సెల్ 9848082432

టైప్ సెట్టింగ్

**లిల్లీ, తెనాలి**

వెల **రూ.** 60-00

ముద్రణ :

**నాగేంద్ర ఎంటర్ ప్రైజస్,**

**విజయవాడ** – 520 002

# విషయసూచి


| | | |
|---|---|---|
| 1 | పిల్లలు : పువ్వులు | 3 |
| 2 | జవహర్ బాల్యం, చదువు | 8 |
| 3 | గాంధీజీతో పరిచయం | 14 |
| 4 | కలచివేసిన పంజాబు దురంతాలు | 20 |
| 5 | బెజవాడ కాంగ్రెస్ : గాంధీజీ నాయకత్వం | 23 |
| 6 | జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర | 27 |
| 7 | స్వరాజ్య సాధనకు మార్గాలు | 30 |
| 8 | క్విట్ ఇండియా ఉద్యమం | 32 |
| 9 | నవ భారత నిర్మాత నెహ్రూ | 35 |
| 10 | నెహ్రూ దినచర్య | 38 |
| 11 | నెహ్రూ తుది ఘడియలు | 40 |




**సంతకం**

# పిల్లలు : పువ్వులు



3

తొలి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలూ, పువ్వులూ అంటే చాల ఇష్టం. వీరిని చాచా నెహ్రూ అనీ, నెహ్రూ అనీ, జవహర్ అనీ, జవహరు భాయి అనీ పిల్లలు ముద్దుగా పిలుచుకుంటారు. జవహర్ పండిత వంశంలో జన్మించారు. అందుచేత వారిని పండిట్‌జీ అని కూడా కొందరు ఆప్యాయంగా పిలుస్తారు.

ఒకసారి పిల్లలను గురించి నెహ్రూ ఇలా రాశారు. "పెద్ద సంఖ్యలో గుమికూడిన పిల్లలు చూపులకు రకరకాలుగా కనిపిస్తారు. తలో భాషలో మాట్లాడతారు. రంగు రంగుల బట్టలు వేసుకుంటారు. ఐనా ఒకే మాదిరిగా ఉంటారు. ఒకే చోట చేరి ఆడుకుంటారు. పాడుకుంటారు. గంతులేస్తారు. లేదా పోట్లాడు కుంటారు. ఐతే వెంటనే కలసి పోతారు. రంగు, వర్ణం, హోదా భేదాలు వారికి తెలియవు. వాటిని గురించి వారు ఆలోచించరు. నిజానికి వారు తమ తల్లిదండ్రులకంటే తెలివైనవారు." నెహ్రూజీ మరొక సందర్భంలో ఇలా అన్నారు. "పిల్లలతో ఉండడానికి, ఇంకా చెప్పాలంటే వారితో ఆడు కోడానికి ఎంతో ఇష్టపడతాను. కొద్ది క్షణాలపాటు నేను ముసలి వాణ్ణనే విషయం మరచిపోతాను." భారత ప్రధానిగా  బొత్తిగా తీరిక లేని సమయాలలో ఏ కాస్త తీరిక దొరికినా ఆయన పిల్లలతో గడిపేవారు. ఆనందించేవారు. తన మనుమలు రాజీవ్‌గాంధీ, సంజయ్ గాంధీలతో ఆడుకొనేవారు. వారికి గుర్రం ఆట అంటే ఎంతో ఇష్టం.

4

**పిల్లలకు సంచులు :**

పండిట్‌జీది బొత్తిగా తీరికలేని జీవితం. ప్రజాహిత కార్యక్రమాలు, ప్రయాణాలు. ఎప్పుడయినా కాస్త వెసులు బాటు లభిస్తే సొంత ఊరు అలహాబాద్ వెళ్ళేవారు. తాను పుట్టిన ఇల్లు ఆనంద భవనంలో ఉల్లాసంగా గడిపేవారు. ఎక్కడకు వెళ్లినా పిల్లలను కలిసేవారు. పిల్లలతో గడపడం అంటేనే వారికి సరదా. ఒకసారి జవహర్ ఇలహాబాద్ వెళ్ళి ఆనంద భవనంలో ఉన్నారు. వారి దర్శనం కోసం వందల సంఖ్యలో ప్రజలు వచ్చారు. అందరినీ చూశారు. చివరికి కొందరు బాల బాలికలు నిలబడి ఉన్నారు. జవహర్ రాగానే పిల్లలు గులాబి పువ్వు ప్రేమతో అందించారు. కాని పిల్లలంతా తడిసి ఉన్నారు. "ఎలా ఉన్నారు ?" అని అడిగారు జవహర్. "అంతా బాగున్నాం" అని అన్నారు పిల్లలు.



పాపగా నెహ్రూ

5

"ఏం... నాతో ఏమైనా పని ఉందా" అని మరల అడిగారు జవహర్. పిల్లలకు ఏమీ తోచలేదు.

ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. చెప్పడానికి బిడియపడ్డారు.

"చెప్పండి ఏమిటి విశేషం ?" అని మరల అడిగారు జవహర్. వాళ్లలో ఒకడు ధైర్యం తెచ్చుకొని "పండిట్‌జీ – వర్షాకాలంలో మేం ఇంటికి చేరేప్పటికి ఇలాగే తడిసి పోతున్నాం. పుస్తకాలూ తడిసి పోతున్నాయి" అన్నారు.

"నిజంగానా ! అలాగా ! అలాగా !" అన్నారు జవహర్.

"చాచా నెహ్రూ జిందాబాద్" అనుకుంటూ పిల్లలు మెల్లగా నడుచుకుంటూ ఇళ్ళకు వెళ్ళారు.

నెహ్రూ ఢిల్లీ చేరగానే ఆ పిల్లలకోసం కాన్వాస్ సంచులు, వానకోట్లు కొని ఇలహాబాద్ పంపారు. ఎన్ని పనులున్నా – పిల్లల పట్ల జవహర్ చూపే శ్రద్ధకు ఇదొక చిన్న ఉదాహరణ మాత్రమే. ఇలాంటి విశేషాలు పండిట్‌జీ పసిడి జీవితంలో ఎన్నో .... ఎన్నెన్నో ఉన్నాయి. 6

* * *

మోతీలాల్‌జీ అలహాబాదులో లాయరుగా స్థిరపడ్డారు. హైకోర్టు లాయర్‌గా రాణిస్తున్న తొలిదినాలలో మోతీలాల్‌జీకి అందాలరాణి స్వరూపరాణితో వివాహం జరిగింది. పెళ్ళయ్యే సరికి ఆమెగారి వయస్సు పదిహేనేళ్ళు. వీరికి 1889 నవంబరు 14వ తేదీన మగబిడ్డ కలిగాడు. అతడే జవహర్‌లాల్ నెహ్రూ. పెరిగి పెద్దయ్యాక ఆయన భారత ప్రధాని అయ్యారు. వారి పుట్టిన రోజునే బాలల పండుగగా ప్రతి ఏటా జరుపు కుంటున్నాం.

మోతీలాల్ నెహ్రూ లాయర్‌గా మంచి పేరు సంపాదించారు. లక్షలు డబ్బు గడించారు. పాత ఇంటి నుంచి మకాం బ్రిటీషు సివిల్ లైన్సుకు మార్చారు. అచట దివ్యమైన నూతన భవనం నిర్మించారు. అదే ఆనంద భవనం. నిజంగా అది ఆనంద నిలయం.



మోతీలాల్, స్వరూపరాణిలతో చిన్నారి జవహర్ లాల్

7

# జవహర్ బాల్యం, చదువు

జవహర్ పుట్టే నాటికి మోతీలాల్‌జీ రెండు చేతులా సంపాదిస్తున్నారు. జవహర్ ఏ కొరత లేకుండా అల్లారు ముద్దుగా పెరిగాడు. మోతీలాల్‌జీ పగలంతా కోర్టులో గడిపేవారు. లంకంత ఇల్లు. ఇంట్లో ఒంటరి జీవితం. ఆయాల పెంపకం. జవహర్ చెల్లెలు విజయలక్ష్మి 1900లో పుట్టింది. ఆడుకోడానికి ఆమె మరీ పసిపాప. ఇద్దరి మధ్య తేడా పదకొండు సంవత్సరాలు. కనుక జవహర్ ఎవరితోనూ కలిసేవారు కాదు. ఇంట్లో అన్నీ ఇంగ్లీషు పద్ధతులు. దొరసానుల సేవలు. చిన్నతనంలో జవహర్ తరచు నావికుల సూట్‌లో ఉండేవాడు. మూడు చక్రాల సైకిల్‌పై లాన్‌లో తిరిగేవాడు. ఇంగ్లీషు వారి పిల్లలతో ఆడుకొనేవాడు. చొరవ, ధైర్యం బాల్యం నుండి జవహర్‌కు అలవడ్డాయి. ఈ అలవాట్లు మోతీలాల్‌జీకి చాలా ఇష్టం.

**చదువు సాములు :**

జవహర్ చదువు ఇంటి వద్దే ప్రారంభమైంది. ఫెర్డినాండ్ బ్రూక్స్ అనే ఐరిష్ దేశీయుడు ఈయనకు ట్యూటర్‌గా ఉండేవాడు. భారత సంస్కృతి సంప్రదాయాలందు విశేష ఆసక్తి గల అనిబీసెంటు అంటే జవహర్‌కు అభిమానం. ఆ రోజులలో అనీబిసెంటు బెనారస్ హిందూ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తుండేవారు. ట్యూటరుగా పనిచేసిన బ్రూక్స్ జవహర్ చేత క్లిపింగ్ రచనలు "జంగిల్ బుక్, కిమ్" గ్రంథాలను చదివించాడు. గస్టాట్ డోక్ వేసిన ఆకర్షణీయమైన బొమ్మలు గల బాల సాహిత్యం "డాన్ క్విక్సోట్" చదివించారు. అలాగే లెవిస్ కరోల్ రచన "ఆలిస్ ఇన్ ది వండర్ లాండ్" కూడా చదివించారు. మార్క్ ట్వేయిన్, స్కాట్, థాకరే, డికెన్స్, హెచ్.జి.వెల్స్, షెర్లాక్ హోమ్స్, తదితరుల ఆంగ్ల నవలలు చదివించారు. సామాజిక శాస్త్ర గ్రంథాలు, చరిత్ర గ్రంథాలు చదివించారు.

ఇంట్లోనే సైన్సు లాబరేటరీ ఏర్పాటు చేసి అనేక ప్రయోగాలు చేసేవారు. అయస్కాంతం, జామెట్రీబాక్సు, భూతద్దం, జవహర్ వాడిన ప్రాథమిక పరికరాలు.

8

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jawaharlal+Nehru**

* * *